# 4

## మతశాఖ కాని క్రైస్తవ్యం:

# అది ఎలా సాధ్యమౌతుంది?

ప్రభువుగాను క్రీస్తుగాను తండ్రి కుడిపార్శ్వమునకు హెచ్చింపబడేలా యేసు వెళ్లక ముందు, ఆయన తన శిష్యులకు యిలా ఆదేశించాడు: “మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచియుండుడి” (లూకా 24:49బి). ఆయన మరణానికి ముందు, వారిని సర్వసత్యంలోనికి నడిపించే పరిశుద్ధాత్మను గూర్చి ప్రభువు వారికి వాగ్దానం చేశాడు. మరల: “ఆయన వారిని కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను – మీరు యెరూషలేమునుండి వెళ్లక, నావలన వినిన తండ్రియొక్క వాగ్దానముకొరకు కనిపెట్టుడి; యోహాను నీళ్లతో బాప్తిస్మము ఇచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను” (అపొ. 1:4, 5).

ఈ ఆజ్ఞ జారీ చేసినతోడనే, యేసు వారి మధ్యనుండి కొనిపోబడ్డాడు. “అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను” (అపొ. 1:9బి). “అప్పుడు వారు … యెరూషలేమునకు తిరిగి వెళ్లారు” (అపొ. 1:12ఎ). అపొ. 2లో మనం యిలా చదువుతాం,

> … పెంతెకొస్తను పండుగదినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొకధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్ని జ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్‌శక్తి అనుగ్రహించినకొలది అన్య భాషలతో మాటలాడసాగిరి (1–4 వచ.; అపొ. 1:9–12 కూడా చదువు).

పైనుండి శక్తితో తన అపొస్తలులు నింపబడతారని రక్షకుడు వారికి చేసిన వాగ్దానం యొక్క నెరవేర్పు అయ్యింది. ఈ సత్యము వివేకముగల ఏ బైబిలు విద్యార్థిచేతను నిరాకరించబడదు. పరిశుద్ధాత్మచే వారు నింపబడి, వారికి వాక్ శక్తి అనుగ్రహించే పర్యంతము వారు ఆత్మలను రక్షణలోనికి నడిపించ వెళ్లడానికి ప్రభువు యిష్టపడలేదు. పరిశుద్ధాత్మ యొక్క శక్తిచే నింపబడిన తరువాత వారు చేసిన పని పరిశుద్ధాత్మ పనియని న్యాయ సమ్మతంగా మనం తీర్మానించవచ్చు. ఆయన అపొస్తలులను సర్వ సత్యంలోనికి నడిపింప వచ్చాడు. ఆయన ఏ పని చేయడానికి వచ్చాడో, ఆయన దానిని జరిగించాడన్న సత్యాన్ని ఎవరూ కాదనలేరు. అటు మీదట వారి ఉపదేశపు పని పరిశుద్ధాత్మ యొక్క పనియై ఉంది. వారిని వెంబడించడం తప్పక పరిశుద్ధాత్మను వెంబడించినట్టే ఔతుంది.

పైనుండి శక్తితో నింపబడిన అపొస్తలుల పనికి వ్యతిరేకంగా ఒకడు వెళ్లినట్టయితే,

పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు తన మత జీవితానికి ఉన్నట్లు ఎవడును చెప్పుకోకూడదు. అంటే, పైనుండి ఆత్మ యొక్క శక్తిని పొందినవారి జీవితము, ఆచరణ అనేవాటికి ఒకని జీవితము ఆచరణ ఎంతవరకు అనుగుణంగా ఉంటుందో, అంతమట్టుకే ఒక మతస్థుడు పరిశుద్ధాత్మచే నడిపింపబడినవాడై ఉంటాడు. దేవుని ఆత్మచేత నడిపింపబడినవారిని నమ్మకంగా అనుసరించేవాడు, మతశాఖల విధానంనుండి స్వతంత్రుడై యుంటాడు; అతడు ఏ మతశాఖకు చెందడు గాని, అతడు కేవలం క్రైస్తవుడై ప్రభువు యొక్క శిష్యుడై ఉంటాడు. ఆ ఉపదేశకులను (అపొస్తలులను) నడిపించిన గైడును వెంబడించేవారందరు దేవుని సంఘమనే అదే సంఘానికి సభ్యులైయుంటారు. నేటి దేవుని సంఘ సభ్యులు కూడా, పరిశుద్ధాత్మ శక్తిచేత నడిపింపబడినవారివలెనే సభ్యులయ్యారు. అంటే, వారు "సంఘంలో చేరలేదు" రక్షింపబడుతున్నవారిని ప్రభువు సంఘంలో చేర్చుతున్నాడు, "ఆ విధంగా రక్షింపబడినవారు" ఆయన సంఘమైయున్నారు. పరిశుద్ధాత్మను నమ్మకంగా వెంటాడే ప్రతి ఒక్కడు రక్షింపబడతాడనేదాన్ని ఎవ్వరూ ప్రశ్నించరు. లేదా యెరూషలేములో ఆత్మను అనుసరించినవారికి దేవుడు ఎలా దయ చూపాడో, అలాగే దేవుడు వీరిపైననూ దయగానే ఉంటాడు. ఈ యోచనలు సత్యమని అంగీకరించినట్లయితే, అప్పుడు అలాటి ప్రతి ఒక్కడు రక్షింపబడతాడని ప్రభువుచే అతడు ఆయన సంఘానికి చేర్చబడతాడని గ్రహించవచ్చు.

ఈ బోధను అపార్థం చేసికొనకుండేలా పాఠకుని హృదయం యొక్క యథార్థతను, మంచితనాన్ని నమ్మాలి. రక్షింపబడేవరకు ఒకరు పరిశుద్ధాత్మచే నడిపించబడేది సత్యమైయుండవచ్చు మరియు దేవుని సంఘానికి చేర్చబడినవాడై ఉండవచ్చును కూడా. అయితే అప్పుడు మతశాఖల విధానానికి వెళ్లి, దానిలో "ప్రవేశించడమో," లేక ఒక మతశాఖకు తనను అంటుగట్టుకొనడమో జరుగవచ్చు. అలా చేసేవాడు మతశాఖకు సంబంధించినవాడైయుంటాడు, రెండు సంఘాలకు చెందినవాడైయుంటాడు; ఎందుకంటే రక్షింపబడినప్పుడు అతడు ప్రభువుచే ఆయన సంఘానికి చేర్చబడినవాడై ఉంటాడు. కాని తరువాత సంఘమని పిలువబడే మానవ నిర్మిత సంస్థలో చేరినవాడై ఉంటాడు. ఇదే సంగతి కొన్ని సార్లు గంభీర హృదయులచే చేయబడుతుంది. ఏదియెలాగున్నా, ఒక మతశాఖకు సంబంధించినవాడుగా ఒక వ్యక్తి ఉండడానికి పరిశుద్ధాత్మ ఉపదేశాన్ని అధిగమించి పోవలసి ఉంటుంది సరిగదా, నిష్కళంకమైన ఆయన విన్నపానికి విరోధంగానే అది ఉంటుంది.

మతశాఖల విధానమనేది క్రొత్త నిబంధన చరిత్రలోని ప్రతి క్రైస్తవునికిని, ప్రతి స్థానిక సంఘపు మాదిరికిని భిన్నంగా ఉంది. క్రొత్త నిబంధన బయలుపరచిన దినాల్లో దైవ ప్రేరేపితులగు అపొస్తలులు ప్రవక్తలచే నడిపింపబడిన ఏ ఒక్క క్రైస్తవుడు కూడా మతశాఖలో చేరియుండలేదు. క్రైస్తవుని కంటె ఎక్కువగా ఉండేవాడు – ప్రభువు యొక్క శిష్యునికంటెను మరియు పరిశుద్ధమైన ఆయన సంఘ సభ్యుడయ్యే దానికంటె మించినవాడు – దేవుని ఆత్మచే నడిపింపబడిన పరిశుద్ధులయొక్క మాదిరికిని, బోధకును వ్యతిరేకంగా వెళ్లడానికి తనకు తానే బాధ్యత వహించినవాడై ఉంటాడు.

దానికి వ్యతిరేకంగా దేవుని సందేశం ఉన్నాసరే, అలాటి బాధ్యతను వహించడానికి

ఒకడు యిష్టపడినట్లయితే, అది అతని పని; అయితే అతని యెదుట ఈ బాధ్యతను ఉంచడం నా పని. దీన్ని నేను యిక్కడ విడిచిపెడుతున్నా. క్రొత్త నిబంధన యివ్వబడుతున్న దినాల్లో ఎలాగో అలాగే ప్రజలు కేవలం క్రైస్తవులుగానే ఉండడం నేడు సులభమే. అయితే ప్రజలు అలా ఉండలేకపోవడానికి ఒకే కారణం అలా ఉండడానికి వారు యిష్టపడక ఉండవచ్చు లేదా క్రీస్తును గూర్చిన సత్యాలను వారు ఎరుగక ఉండవచ్చు.

పరిశుద్ధాత్మ అపొస్తలుల మీదికి దిగి వచ్చిన తోడనే, పెద్ద జన సమూహము కూడి వచ్చింది. పేతురు – లేక పరిశుద్ధాత్మ, పేతురును ఒక సాధనంగా ఉపయోగించుకొని – ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసికొని ప్రసంగించ నారంభించాడు. యెరూషలేమునకు వెళ్లి, పైనుండి శక్తి పొందువరకు పట్టణంలో "నిలిచియుండుడని" ప్రభువు తన శిష్యులకు ఆదేశించాడు. అప్పుడు వారు సర్వ సృష్టికి సువార్తను ప్రకటించాలి. ప్రభువు ఆదేశం మేరకు వారు వెళ్లి, వేచియున్నారు, మరియు పరిశుద్ధాత్మ వారిమీదికి రావడం మాత్రమేగాక, వారిలో ఆయన ప్రవేశించాడు; ఆ విధంగా వారు బోధించడానికి సిద్ధపరచబడ్డారు.

పేతురు మత శాఖలకు చెందని క్రైస్తవుడు లేక శిష్యుడైయున్నాడు. మతశాఖకు సంబంధంలేని ఒక ఉపదేశకుడు మరియు సువార్తికుడుగా, అతడు ఏ మతశాఖను సూచించువాడు కాడు. అతడు కేవలం రక్షింపబడినవారిని ప్రభువు చేర్చే సంఘంలో సభ్యుడుగానే ఉండిపోయాడు. అప్పుడు, తప్పక అతని పని మతశాఖలకు సంబంధం లేని పనియై ఉండి తీరాలి, అతడు ఏ మతశాఖపై కట్టబడనివాడై ఉండిపోవాలి. ప్రభువు యొక్క సొంత తండ్రియైన దేవుని ఆరాధించడానికి సమీపంనుండి, దూరాభారంనుండి వచ్చిన యూదులు శ్రోతలుగా ఉన్నారు. వారు భక్తిగల యూదులును, బహుగా మత సంబంధమైన జీవిత విధానాలకు అంకితం చేయబడినవారైయున్నా, వారు యేసు దేవుని కుమారుడని విశ్వసించినవారు కారు. వారి హృదయాల్లోని ఈ అవిశ్వాసంతోనే వారు కూడియున్నారు. అందును బట్టి, పేతురు ప్రసంగ భారమంతా, యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని వారికి రుజువు చేయడమే. ఈ పెంతెకొస్తుకు ఏభై దినాలకు ముందుగా, ఇదే యూదులు ఒక మోసగానిని చంపుతున్నామనే నమ్మకంతో, దేవుని కుమారుని రక్తంతో తమ చేతులను కలుషితం చేసికొన్నారు. పేతురు యెదుట బహు యోగ్యమైన శ్రోతలున్నారు – వారు లౌకికమైన మనస్సుగల జనులు కారు, వారు నాస్తికులు కారు, కాని హెబ్రీ యువకులవంటివారు – దానియేలువంటివారు – దేవుని సేవకు చావడానికి కూడా సిద్ధంగా ఉన్న జనులు. వారు ప్రార్థనాపరులు, ఆసక్తిగలవారు, నిజమైన భక్తిగల ప్రజలు, ఈ సందర్భానికి బహు యోగ్యులైన శ్రోతలైయున్నారు.

ఆ ఉదయ కాలమున యెరూషలేములో ప్రత్యక్షమైన అద్భుత శక్తిని గూర్చి వారికున్న అపార్థాలను, పరపక్ష ద్వేషాన్ని మొదటిగా పేతురు తొలిగించాడు. పాత నిబంధనయను వారి పరిశుద్ధ గ్రంథంనుండి అతడు దీన్ని కోట్ చేశాడు. అటు తరువాత అతడు తన అసలైన ప్రసంగాన్ని ఆరంభించాడు:

> ఇశ్రాయేలువారలారా, యీ మాటలు వినుడి. దేవుడు నజరేయుడగు యేసుచేత

> అద్భుతములను మహత్కార్యములను సూచక క్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తనవలన మెప్పుపొందిన వానిగా మీకు కనబరచెను; ఇది మీరే యెరుగుదురు. దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యద్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన యీయనను మీరు దుష్టులచేత సిలువ వేయించి చంపితిరి. మరణము ఆయనను బంధించి యుంచుట అసాధ్యము గనుక దేవుడు మరణవేదనలు తొలగించి ఆయనను లేపెను (అపొ. 2:22–24ఎ).

ఈ కొద్ది మాటలతో పేతురు ద్వారా పరిశుద్ధాత్మ యేసుని గూర్చి ప్రసంగించాడు. ఆయన చేసిన సూచక క్రియలు మహత్కార్యాలు, అద్భుతాలను గూర్చి తెలిపి కుమారుడు తండ్రివలన మెప్పుపొందిన సంగతిని పరిశుద్ధాత్మ తెలిపాడు. దుష్టులైన మనుష్యులచేత దేవుని కుమారుని చంపినట్టును, దేవుడు ఆయనను మృతులలోనుండి లేపినట్టును తెలియజేశాడు. యేసు మృతులలోనుండి లేపబడ్డాడు అనే ప్రతిపాదనను రుజువు చేయాలి. దావీదు మాటలనుండి కోట్ చేస్తూ ఆత్మ యిలా తెలిపాడు. ఇశ్రాయేలు మధుర గాయకుడుగాను దైవికమైన ఉపదేశకుడుగాను, రచయితగాను వారు దావీదును గౌరవించారు. ఎవరో ఒకరి పునరుత్థానాన్ని గూర్చియైనా మాట్లాడి ఉండాలి లేదా అది యింకొకరి నోట ఆ మాటలుగా అతడు పలికియుండవచ్చు. దావీదు చనిపోయాడని, సమాధి చేయబడ్డాడని, అతని సమాధి ఆనాటివరకు వారిమధ్య ఉన్నదనే వాస్తవాన్ని పరిశుద్ధాత్మ వారికి జ్ఞాపకం చేశాడు లేక వారి దృష్టికి తెచ్చాడు. అది అతనికి సంబంధించింది కానప్పుడు, మరి ఎవరిని గూర్చి అతడు మాట్లాడినట్టు? దావీదు ప్రవక్తగా ఉన్నాడని, దావీదు సంతతిలోనుండి ఒకనిని దేవుడు అతని సింహాసనం మీద కూర్చుండ బెట్టతానని ఆయన ప్రమాణ పూర్వకముగా చెప్పిన సంగతిని ఆతడెరిగి, క్రీస్తు పునరుత్థానాన్ని గూర్చి అతడు పలికినట్టు ఆత్మ సూచించాడు:

> ఈ యేసును దేవుడు లేపెను; దీనికి మేమందరము సాక్షులము. కాగా ఆయన దేవుని కుడిపార్శ్వమునకు హెచ్చింపబడి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రివలన పొంది, మీరు చూచుచు వినుచునున్న దీనిని కుమ్మరించి యున్నాడు … మీరు సిలువ వేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను, ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను (అపొ. 2:32–36).

యథార్థవంతులైన భక్తిగలవారి హృదయాలను ఒప్పించడానికి యిది సరిపోతుంది. ఈ సమయానికి, దేవుని సొంత కుమారుని హత్య చేసినట్టు వారి చేతులలో రక్తపు డాగులు, వారి హృదయాలలో దోషారోపణ వారు చూడగలిగారు. "వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని – సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా" (అపొ. 2:37).

వారు ఒప్పింపబడ్డారా? దీన్ని ఎవరు సందేహిస్తారు? ఏభై దినాలకు ముందుగా వారు సిలువ వేసిన యేసును దేవుని కుమారుడైన క్రీస్తు అని నమ్మారా? గొప్ప సూచక క్రియలచేత దేవుడు తనవలన మెప్పుపొందిన సంగతిని వారు సందేహించారా? ఏమి చేయవలెనని ఆత్మ వారికి తెలియజేశాడో దాన్ని వారు యిప్పుడు జరిగించారా? దేవుడు ఆయనను ప్రభువుగాను క్రీస్తుగాను నియమించినట్టు వారు యిప్పుడు "రూఢిగా నమ్మారా"?

సువార్తలోని ఈ గొప్ప వాస్తవాన్ని వారు నిజంగా ఎరిగియున్నట్టయితే, దాన్ని ఎరుగవలసిందని పేతురునందు ఆత్మ తెలిపిన ఈ సంగతిని "రూఢిగా" సంపూర్ణ నిశ్చయతతో – సందేహం లేకుండ వారు నమ్మినట్టయితే – విశ్వసించడంలో వారికి లోటుగా ఉన్నదేమి? ఏ సందేహం లేకుండ, సంపూర్ణ నిశ్చయంతో యేసు దేవుని కుమారుడని ఒకడు ఎరగాలి; ఆయన మహత్కార్యాలవలన దేవుని అంగీకారాన్ని ఆయన పొందినట్టు నమ్మాలి; ఆయన సిలువ వేయబడి, మృతులలోనుండి లేపబడ్డాడు అని రూఢిగా నమ్మాలి; ఆయన దేవుని కుడిపార్శ్వమునకు హెచ్చింపబడినవాడై "ప్రభువుగాను, క్రీస్తుగాను" నియమింపబడినట్టు రూఢిగా నమ్మాలి. ఒకనికి ఈ సంగతులన్నీ నిశ్చయంగా తెలిసిన తరువాత, సంపూర్ణ నిశ్చయతతో అతడు యింకను నమ్మవలసియున్నదేమి? అతని హృదయంలో గ్రుచ్చబడి "నేనేమి చేయాలి?" అని ప్రశ్నించేవరకు ఒకడు ఈ వాస్తవాలను నిశ్చయంగా అంగీకరించేలా విశ్వసించునట్లు చెప్పబడాలా? అతడింకా ఏమి నమ్మవలసి యుంటుంది, అతడు ఎలా విశ్వసించుతాడు?

ఇలా విశ్వసించే ప్రజలకు – యేసును గూర్చిన ఈ గొప్ప సత్యాలను రూఢిగా విశ్వసించిన ఈ ప్రజలకు, అలా ఒప్పింపబడిన ఈ ప్రజలకు పరిశుద్ధాత్మ యిలా సెలవిచ్చాడు,

> మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తనయొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను (అపొ. 2:38, 39).

తదుపరి దైవికమైన రికార్డు మనకు యిలా తెలియజేస్తుంది: "కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి. ... మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను" (అపొ. 2:41–47బి).

మతశాఖలకు సంబంధంలేని "సంఘ కూడికను" మనం పునరాలోచన చేస్తున్నట్టు జ్ఞాపకం ఉంచుకుందాం. లోకాన్ని రక్షణకు నడిపే పనిలో సంఘమున్నట్టు మనం చూస్తున్నాం. మన ప్రభువుచే పంపబడిన పరిశుద్ధాత్మనుండి ఉపదేశం వస్తుంది. ఎవరి ద్వారా పరిశుద్ధాత్మ మాట్లాడుతున్నాడో, అతడు మతశాఖలకు చెందని సంఘంలో సభ్యుడై, కేవలం క్రైస్తవుడే అయ్యుండి మాట్లాడుతున్నాడు. ఈ మతశాఖలకు సంబంధం లేని సంఘ కూడికలో, దేవుని కుమారుడైన యేసు "ప్రభువుగాను, క్రీస్తుగాను" నియమింపబడిన సంగతిని "రూఢిగా" తన శ్రోతలు నమ్మునట్టు మతశాఖలకు సంబంధం లేని ఉపదేశకుడు పిలుపునిచ్చాడు. ఆ సంగతి ఎరిగి ఒప్పింపబడినవారు "మారుమనస్సు పొంద"వలసిందిగా ఆజ్ఞాపింపబడ్డారు. ఈ విధంగా, మతశాఖలకు సంబంధంలేని ఆ మీటింగులో, సువార్త యొక్క గొప్ప సత్యాలను రక్షింపబడని ప్రజలు రూఢిగా నమ్మునట్లును, తరువాత మారుమనస్సు పొందునట్లును, మరియు పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున

బాప్తిస్మం పొందునట్లును చెప్పబడ్డారు.

అప్పుడు, ఖండించలేని తత్వంతో, పేతురువలెనే నేడు యేసును ప్రకటించేవాడు, మతశాఖలు లేని ఉపదేశాన్ని ఉపదేశిస్తున్నాడు. అలా చేయడానికిగాను, యేసును దేవునివలన మెప్పు పొందిన దేవుని కుమారునిగాను, మృతులలోనుండి లేపబడిన వానిగాను, ప్రభువుగాను, క్రీస్తుగా నియమింపబడినవానిగాను ప్రకటించాలి. రక్షింపబడని వారికి అలా నమ్మునట్లు లేక "రూఢిగా" ఎరుగునట్టుగా పిలుపునివ్వాలి. ఈ సత్యాలను ఎరిగినవారు మారుమనస్సు పొంది యేసుక్రీస్తు నామమున పాపక్షమాపణ కొరకు బాప్తిస్మం పొందునట్లు పిలుపునివ్వాలి.

అలాగే, యేసు ప్రభువనియు క్రీస్తనియు "నిశ్చయంగా ఎరిగి" హృదయంలో పొడవబడిన ప్రతి ఒక్కరు, మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున బాప్తిస్మం పొందితే రక్షింపబడతాడు. అతడు ఆ విధంగా ప్రభువు యొక్క శిష్యుడుగా కేవలం క్రైస్తవుడుగా, ప్రభువుచే సంఘంలోనికి చేర్చబడతాడు. మనకు బాధ కలిగేటట్టు దాఖలు చేయబడిన ఆత్మ యొక్క పనిని నేటి సంఘపు పనిగా నకలు చేసుకొంటుంది. మతశాఖలు లేని ఆ కూడికలో ఆత్మచేత నడిపింపబడినప్పటివలెనే, దేవునిచే అంగీకరింపబడినదై ఉంటుంది. ఇది అలా కానట్టయితే, బైబిలువలన మనకు ఏ ప్రయోజనమూ లేదు.